క్లుప్తంగా

విద్యార్థికి అభినందన



తోషాన్‌రామ్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పాతపట్నం: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలని పాతపట్నం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎ.తోషాన్‌రామ్‌ను బుధవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల తోషాన్‌రామ్ ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాలుర వాలీబాల్ నేషనల్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాణించాలన్నారు. తోషాన్‌రామ్‌ను పీఈటీ లోకేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏఓ మోహనరావు

ఆమదాలవలస రూరల్: ఎరువుల దుకాణాల్లో పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహన్‌రావు తెలిపారు. పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. నిర్ణీత ధరకే పురుగు మందులను విక్రయించాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వరి పంటకు అధికంగా దోమపోటు ఉన్నందున వాటి నివారణకు శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు సూచించిన పురుగు మందులనే రైతులకు విక్రయించాలన్నారు. పురుగు మందులు, ఎరువులు కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా డీలర్ల నుంచి తగిన బిల్లులు తీసుకోవాలని సూచించారు. నోటీస్ బోర్డులో ఎరువులు, పురుగు మందుల వివరాలు, ధరలను ప్రదర్శించాలని డీలర్లకు సూచించారు. వీఏఏ పి.సాయితేజ ఉన్నారు.

ఎమ్మెల్సీ విక్రాంత్‌కు అభినందన



విక్రాంత్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌ను పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మర్యాదపూరకంగా కలిశారు. బుధవారం పాలకొండలోని విక్రాంత్ ఇంటికి సత్కరించారు. మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీ పాలవలస రాజశేఖరం, జెడ్పీటీసీ సభ్యురాలు పాలవలస ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

ఆమదాలవలస రూరల్: మండలంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి అధికారులంతా కలిసి సమష్టిగా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించగలమని మండల ప్రత్యేకాధికారి రత్నాల వరప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయాలని సూచించారు. పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలనిన్నారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ డి.గోవిందరావు, ఏఓ ఎం.మోహన్‌రావు, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ఏపీఎం కూర్మారావు పాల్గొన్నారు.

తిత్లీ తుఫాన్‌కు ఐదేళ్లు



మెళియాపుట్టి ఎంపీడీఓ కార్యాలయం వద్ద కూలిన చెట్టు (ఫైల్)

మెళియాపుట్టి: తిత్లీ తుఫాన్ 2018 అక్టోబర్ 11వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో ఒక్కసారిగా విరుచుకుపడింది. భారీ ఈదురు గాలులు, వర్షం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసింది. పూరిళ్లు, రేకిళ్లల్లో ఉన్నవారు భయాందోళన చెందిరు. ఎన్నో మూగజీవాల మృత్యువాతపడ్డాయి. శ్రీకాకుళం జిల్లా ప్రజలకు మర్చిపోలేని చేదుజ్ఞాపకంగా తిత్లీ నిలిచింది. లక్షల వృక్షాలు నేలకొరిగాయి. కొద్దిరోజులు జనజీవనం స్తంభించింది. నిరాశ్రయులైన ఎన్నో కుటుంబాలు, విద్యుత్ లేక పసిపిల్లలతో గడిపిన చేదుక్షణాలు.. నేటికీ తలచుకుంటే భయాందోళన కలిగిస్తుందని మెళియాపుట్టి గ్రామానికి చెందిన పలువురు ప్రజలు చెబుతున్నారు.

జిల్లేడు ద్రావణంతో చీడపీడల నివారణ

కొత్తూరు: జిల్లేడు ద్రావణాన్ని వరి పంటలో పిచికారీ చేయడంతో చీడపీడలు, రసం పీల్చే పురుగును నాసనం చేయవచ్చని ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ జగన్, ఎంటీ సూర్యనారాయణ అన్నారు. మండలంలోని పారాపురంలో జిల్లేడు ద్రావణం తయారీ విధానాన్ని సర్పంచ్ కుంచాల రత్నాలు ఆధ్వర్యంలో వివరించారు. జిల్లేడు ద్రావణం తయారు చేసి రైతులకు పంపిణీ చేశారు.

వాడవాడలా.. వైద్య శిబిరాలు

ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో బుధవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. రోగులకు వైద్యులు ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని ఆస్పత్రులకు రిఫర్ చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిస్తున్నారని, 45 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: లచ్చన్నపేటలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న రోగులు



జలుమూరు: లచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఎల్.ఎన్.పేట: ఎల్.ఎన్.పేటలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: నడగాంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: చీడిపూడిలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



సరుబుజ్జిలి: షలంత్రిలో పౌష్టికాహారాన్ని ప్రదర్శిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



పోలాకి: కుసుమపోలవలసలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న కళ్లద్దాలను పెట్టుకుని నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



హిరమండలం: అంబావిల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: కణుగులవలసలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



బూర్జ: మామిడివలసలో పౌష్టికాహార స్టాల్‌ను ప్రదర్శిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



బూర్జ: మామిడివలసలో రోగులకు తనిఖీలు నిర్వహిస్తున్న వైద్యులు



కొత్తూరు: కర్లెమ్మలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలనికి విశేష స్పందన



పొందూరు: అచ్చిపోలవలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: బడిగాంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పొందూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని అచ్చిపోలవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. అనంతరం రాపాక-కింతలి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి అచ్చిపోలవలస గ్రామానికి సుమారు రూ.1.60 కోట్ల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును, సుమారు రూ.51 లక్షల నిధులతో జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచి నీటి కుళాయిలను ప్రారంభించారు. జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బందారు జైప్రతాప్, వండాన వెంకటరావు, కిల్లి నాగేశ్వరరావు, చంద్రమణి, మెట్ట శ్యామలనావు, పైడి ధనుంజయ, గిరిబాబు, నాయకులు కిల్లి నాగేశ్వరరావు, గాడు నాగరాజు, వండాన వెంకటరావు, బాడాన సునీల్, గురుగుబెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనల పక్షపాతి సీఎం జగన్

కొత్తూరు: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలను పార్టీలకు అతీతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కర్లెమ్మ గ్రామ సచివాలయం పరిధి బడిగాం, కర్లెమ్మ, కర్లెమ్మ ఆర్‌ఆర్ కాలనీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో ఉన్న కరపత్రాలను ప్రతీ కుటుంబానికి అందజేశారు. ఈ నాలుగున్నరేళ్లల్లో గిరిజనుల సంక్షేమ కోసం సీఎం జగన్ అమలు చేసిన పథకాలను వివరించారు. ఎంపీడీఓ పావని, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, మండల కార్యదర్శులు మతం పూర్ణ, పంకజదాస్, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోనే కార్పొరేట్ వైద్యం

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- చీడిపూడిలో వెల్‌నెస్ సెంటర్ భవనం ప్రారంభం



సారవకోట: వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: గ్రామాల్లోనే కార్పొరేట్ వైద్యం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని చీడిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన వెల్‌నెస్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రతీ సచివాలయం పరిధిలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాష్ట్ర స్థాయిలో విశేష స్పందన వస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కుంభకోణాలలో ప్రధాన సూత్రధారిగా తేలడంతోనే అరెస్టు చేసి జైలులో పెట్టారన్నారు. తప్పు చేసినవారు ఎవరైనా చట్టం దృష్టిలో సమానమేనన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, మాజీ ఎంపీటీసీ నిక్కు కృష్ణారావు, పార్టీ నాయకులు కింజరాపు ధర్మారావు, బోర శ్రీరామూర్తి, గోపి పాల్గొన్నారు.

మీకు జరిగిన మేలు పది మందికి చెప్పండి

పోలాకి: వైఎస్సార్‌సీపీ హయాంలో మీ గ్రామానికి జరిగిన మేలును మీరు పది మందికి చెప్పండి, మాటలు చెప్పి మభ్యపెట్టే నాయకులకు, మాట మీద నిలబడే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తేడాను మీరే గమనించండి అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కుసుమపోలవలస గ్రామానికి చల్లబంద జంక్షన్ నుంచి రూ.1.56కోట్లతో నిర్మించిన సీసీ రహదారిని, గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుసుమపోలవలస ప్రజల చిరకాలస్వప్నంగా ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించానన్నారు. మండలంలోని గంగివలస, జిల్లేడువలస, రాళ్లగోదాయివలస వంటి టీడీపీ మద్దతు గ్రామాలకు సైతం వైఎస్సార్‌సీపీ హయాంలోనే రహదారులు నిర్మించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, ఏఎంసీ డైరెక్టర్ రావాడ అప్పన్నరాజు, స్థానిక సర్పంచ్ తర్ర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పోలాకి: కుసుమపోలవలస సీసీ రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



బూర్జ: మాట్లాడుతున్న బూర్జ పీహెచ్‌సీ వైద్యురాలు పావని



పాతపట్నం: బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాసరావు

బూర్జ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఎస్.తవిటినాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలికలు జీవితంలో స్వయం సమృద్ధి సాధించాలంటే విద్యతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. బూర్జ పీహెచ్‌సీ వైద్యులు ఐ.పావని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలికల హక్కులు, మానవ విలువలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై విపులంగా వివరించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు మంచి భవిష్యత్ అందించాలి

పాతపట్నం: బాలికలకు ప్రకాశవంతమైన భవిష్యత్‌ను అందించాలని ఏఎస్ఐ తమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆల్‌ఆంధ్ర రోడ్డులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బ్రెడ్స్ సంస్థ, కొలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ అరుణ నాయుడు, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ జి.జగన్నాథం, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన..

మెళియాపుట్టి: బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, బాలురతోపాటు సమాన హక్కులు బాలికలకు సైతం ఉన్నాయని చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పావని, హేమంత లక్ష్మి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా..చాపర ఎస్‌కెకె జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలు మహిళా చట్టాలపై అగాహన కల్పించారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ దయానంద్, పలువురు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి



విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తూరు: సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని స్వచ్ఛ హృదయ సేవా వికాస సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ఎం.భీష్మ అన్నారు. మండలంలోని ఎస్‌ఎస్‌కాలనీలో డాక్టర్ కృపానందం అధ్యక్షతన వయోజన విద్యా కేంద్రాల ప్రారంభం సమావేశం బుధవారం నిర్వహించారు. కొత్తూరు, హిరమండలంలోని వయోజనుల కోసం విద్యా కేంద్రాలు ప్రారంభించారు. వయోజనులకు పుస్తకాలు, లైట్లు, పలకలతోపాటు పలు రకాల అభ్యసన పరికరాలు, తులసి, ఉసిరి, తమలపాకులు, కబంద వంటి వనమూలిక మొక్కలను పాస్టర్లు దానియేలు, రాజు, కృపానందం పంపిణీ చేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఈపీడీసీఎల్ టెక్కలి ఈఈ జి.శంకరరావు గురువారం తెలిపారు. లుకలాం ఫీడర్ పరిధిలో లెవెన్ కేవీ లైన్ నిర్వహణ పనులు చేపట్టనున్నామన్నారు. ఈ పరిధిలో ఉన్న లుకలాం, చేనులవలస, జగన్నాథపురం, కొత్తపోలవలస, చిక్కాలవలస, బాలసీమ, బసివలసలతో పాటు పరిసర గ్రామాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు



సమావేశంలో పాల్గొన్న సర్పంచ్, వార్డు సభ్యులు

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై పంచాయతీ ఈఓ కూర్మారావుకు వార్డు మెంబర్లు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ శిర్ల వేణుకుమారి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం నిర్వహించారు. పలువురు వార్డు మెంబర్లు మాట్లాడుతూ.. పీడబ్ల్యూఎస్ స్కీమ్ మరమ్మతులు, కాలువల్లో చెత్త తీయడం, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, పారిశుధ్య సిబ్బందికి జీతాల చెల్లింపులో పూర్తిగా తప్పుడు లెక్కలు చూపించారన్నారు. నిధుల దుర్వినియోగంపై అజెండా తయారుచేశారు. వీటిపై 12 మంది వార్డు సభ్యులు తీర్మానం చేసి ఈఓ అందజేశారు. 18 మంది వార్డు సభ్యులకు 14 మంది సమావేశానికి హాజరయ్యారు. ఇందులో 12 మంది సంతకాలు చేసి ఈఓకు ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని వార్డు మెంబర్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు ప్రదీప్, యరకయ్య, రేణుక పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల మంజూరుపై హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తూరు: మండలంలోని గులివిందలపేట, ఇరపాడు గూడలకు పోలింగ్ స్టేషన్లను జిల్లా కలెక్టర్ మంజూరు చేయడంతో పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. రెండు గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ లేకపోవడంతో ఓటర్లు పడుతున్న కష్టాలను స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి దృష్టికి సూర్యనారాయణ తీసుకువెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి ఈ రెండు గ్రామాలను పరిశీలించి, పోలింగ్ స్టేషన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ రెండు గ్రామాలను స్థానిక తహసీల్దార్ చక్రవర్తి పరిశీలించి, ఆయన ఇచ్చిన నివేదిక ఆధారంగా గులివిందలపేట, ఇరపాడు గూడలకు పోలింగ్‌స్టేషన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ రెండు గ్రామాలకు చెందిన ప్రజలతోపాటు సూర్యనారాయణ, పార్టీ నేతలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com